AION-TECH SOLUTIONS LIMITED
(Formerly known as Goldstone Technologies Limited)

Registered Office :
9th Floor, Block 1, My Home Hub,
Hitech City, Madhapur,
Hyderabad, Telangana - 500 081.
Phone : +91 9281119436
URL : www.aiontech.ai
GSTIN : 36AAACG7478F1ZF
CIN : L72200TG1994PLC017211
E-mail Id : corporate@aiontech.ai

September 04, 2026

The Secretary **National Stock Exchange of India Limited** Exchange Plaza, Plot C/1, G-Block, Bandra – Kurla Complex, Bandra (E), Mumbai – 400 051. Scrip Code: **GOLDTECH**	The Secretary, **BSE Limited** Phiroze Jeejeebhoy Towers, Dalal Street, Mumbai – 400 001 Scrip Code: **531439**

Sub: Newspaper Advertisement confirming dispatch of the Notice of the 32nd Annual General Meeting

Dear Sir/Madam,

Pursuant to Regulation 30 of Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed copies of the newspaper advertisement published on September 04, 2026, intimating the dispatch of Notice of 32nd Annual General Meeting and Annual Report for the financial year 2025-26 for convening the 32nd Annual General Meeting to be held on Monday, September 28, 2026 at 04:30 p.m. IST through Video Conference or Other Audio Visual Means, without physical presence of the members at a common venue, in compliance with applicable provisions of the Companies Act, 2013 and various circulars issued by the Ministry of Corporate Affairs and the Securities and Exchange Board of India.

The advertisement has been published in the following newspapers:

1. Business Standard (in English Language)
2. Nava Telangana (in Telugu Language)

Kindly take the aforementioned submissions on your records.

Thanking You.

Yours faithfully,
For AION-TECH SOLUTIONS LIMITED
ADALAT SRIKANTH
Digitally signed by ADALAT SRIKANTH
Date: 2026.09.04 10:39:38 +05'30'
Adalat Srikanth
Company Secretary & Compliance Officer
Mem. No. F-7101

Encl.: a/a

క్యాబినెట్‌లోకి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను భర్తరఫ్ చేసిన నేపథ్యంలో కొత్త రాజకీయ సంకేతాలు ముందుకొస్తున్నాయి. మంత్రివర్గంలోకి పలువురిని చేర్చుకోవచ్చనే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఇప్పటికే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సైతం మళ్లీ మంత్రివర్గంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే సన్నాహాలు చేసుకున్నారు. ఢిల్లీ వెళ్లి దస్తీ వేసి వచ్చారు. పలుమార్లు కాంగ్రెస్ అధిష్టానంలోని పలువురు ప్రముఖులను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. గత ఆరు నెలలుగా క్యాబినెట్‌లోకి వచ్చేందుకు స్పీకర్ శతథా కృషిచేస్తున్నారు. తొలుత రెండు నెలల క్రితం పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కలిశారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, స్పీకర్‌గా తన బాధ్యతలు, నియోజకవర్గం గురించి సుదీర్ఘంగా చర్చించారు. తనకు స్పీకర్ పదవీ వద్దనీ, మంత్రిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారు. సామాజిక తరగతుల పరంగా చూసినా ప్రసాద్‌కుమార్‌కు మంత్రిగా అవకాశం ఇవ్వాలనే విజ్ఞప్తులు తన అనుచరుల నుంచి వస్తున్నాయి. కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో ప్రసాద్‌కుమార్ మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే.తాజాగా ఢిల్లీ వెళ్లీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని కలిశారు ఈ సందర్భంగా మంత్రి పదవి గురించి తన మనస్సులోని మాటను ఖర్గే చెవిన వేశారు. సీఎంతో రేవంత్‌రెడ్డితో ఇప్పటికే మంత్రిపదవిపై చర్చించాకే ఢిల్లీ వెళ్లి అధినేతల ఆశీస్సుల కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్టు ఆయన అనుచరులు చెబుతున్నారు. ప్రసాద్‌కుమార్‌తోపాటు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మరోకరిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయని సమాచారం. అసోం పర్యటనలో ఉన్న స్పీకర్ ప్రసాద్‌కుమార్ రాష్ట్ర రాజకీయ పరిణామాల నేపథ్యంలో గురువారం రాత్రి హైదరాబాద్ వచ్చే అవకాశం ఉంది.

అదనపు ఎస్పీ భీమ్ రెడ్డికి ఈడీ నోటీసులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

నగర పోలీసు కంప్యూటర్ విభాగం అదనపు ఎస్పీ భీమ్ రెడ్డికి ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ (ఈడి) అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆయనపై తాము దాఖలు చేసిన మనీ ల్యాండరింగ్ కేసుకి సంబంధించి విచారణ కోసం ఈ నోటీసులు జారీ చేసినట్టు ఈడి వర్గాలు తెలిపాయి. గతంలో భీమ్ రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నట్టు ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆయన ఆస్తులపై ఏసీబీ జరిపిన దాడుల్లో రూ. 150 కోట్లకు పైగా అక్రమ ఆస్తులను కలిగి ఉన్నట్టు తేలింది. అంతేగాక తాను మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దృష్టి సారించిన ఈ డి, కేసు నమోదు చేసి భీమ్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది.

ఇంటర్ బోర్డును కొనసాగించాలని నేడు జంగ్‌సైరన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియట్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్‌చేస్తూ ఇంటర్ విద్యా జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నాంపల్లిలోని మీడియా అకాడమీలో జంగ్ సైరన్ కార్యక్రమం జరుగనుంది. ఈ మేరకు జేఏసీ చైర్మెన్ పి మధుసూదన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్యాశాఖలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్య ప్రత్యేకతను కాపాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు లేకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

నవంబర్ 26 నుంచి రైతు పోరాటం

అక్టోబర్ 3న లక్ష గ్రామాల్లో మహాపంచాయతీలు

రైతులను కలిసేందుకు ప్రధాని మోడీ నిరాకరణ

సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) నేతలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లఖింపూర్ ఖేరి అమరవీరుల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 3న దేశవ్యాప్తంగా లక్ష గ్రామాల్లో మహాపంచాయతీలు నిర్వహించనున్నట్టు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) నేతలు ప్రకటించారు. నవంబర్ 26న పున:ప్రారంభించనున్న రైతు ఉద్యమం కోసం పది లక్షల మంది వాలంటీర్లను ఈ మహాపంచాయతీల్లో ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. అదే విధంగా అక్టోబర్ 12న హర్యానాలోని కర్నాల్‌లో ఎస్కేఎం జాతీయ కౌన్సిల్, జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఎస్కేఎం నేతలు అశోక్ ధావలే, పి. కృష్ణప్రసాద్, అవిక్ సాహా, డాక్టర్ సునీలం, రాజన్ క్షీర్‌సాగర్, సత్యవాన్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో నవంబర్ 26 నుంచి ప్రారంభించనున్న రైతు పోరాటం విధివిధానాలతోపాటు భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నట్టు నేతలు తెలిపారు. ఆగస్టు 10న ప్రకటించిన 'జైల్ భరో' ఆందోళనలో దేశవ్యాప్తంగా 480 గ్రామాల నుంచి దాదాపు పది లక్షల మంది పాల్గొన్నారని వారు వెల్లడించారు.

రైతులను కలిసేందుకు సిద్ధంగా లేని మోడీ

దేశ రైతులను కలిసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధంగా లేరని ఎస్కేఎం నేతలు విమర్శించారు. ప్రధానితో సమావేశానికి అనుమతి కోరుతూ తాము చేసిన విజ్ఞప్తికి స్పందన రాలేదని తెలిపారు. రైతుల డిమాండ్లను లిఖితపూర్వకంగా అందించేందుకే ప్రధానితో భేటీకి అనుమతి కోరామని పేర్కొన్నారు. దేశ జనాభాలో 65 శాతం ఉన్న రైతులకు ప్రధానిని కలిసే అవకాశం లేకపోవడం విచారకరమన్నారు. పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కల్పించాలని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని వంటి డిమాండ్లతో వినతిపత్రాన్ని దేశంలోని ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితర వంద మందికి పైగా ప్రజాప్రతినిధులకు అందజేసినట్టు ఎస్కేఎం నేతలు తెలిపారు. బీహార్ బీజేపీ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు కూడా వినతిపత్రం అందజేశారు.

నేడు, రేపు కొడంగల్ నియోజకవర్గంలో సీఎం పర్యటన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శుక్ర,శనివారాల్లో కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. నేటి మధ్యాహ్నం 2 గంటలకు మద్దూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిర్మాణంలో ఉన్న ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను సీఎం తనిఖీ చేయనున్నారు. మధ్యాహ్నం 3.20 గంటలకు దౌల్తాబాద్ మండలం గోకఫసల్వాద్ లో నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించనున్నారు. సాయంత్రం 4.00 గంటలకు దౌల్తాబాద్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులను పరిశీలించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించనున్నారు. అంతరం అక్కడే నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుంటారు. శనివారం కొడంగల్ లోనే సీఎం బస చేయనున్నట్టు అధికార వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి.